# పట్టణ ప్రజల అభివృద్దే ప్రధాన లక్ష్యం

## -ఎమ్మెల్యే రాగమయి

**రూ..3 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం**



**సత్తుపల్లి సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్దే ప్రధాన లక్ష్యమని శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఇటీవల మున్సిపాలిటీలో 6 వార్డుల్లో కలిపి మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం | 28 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 6

- రూ. 7.90 కోట్లతో పర్యాటక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన
- గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
- గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించాలి
- సన్న బియ్యం, ఇంది రమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం
- చింతకాని మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం



# పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్: 27** పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ తీసుకురావడంతో పాటు స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలిసి డిప్యూటీ సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. చింతకాని మండల కేంద్రంలోని చెరువు వద్ద రూ.7 కోట్ల 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పర్యాటక వసతుల కల్పన పనులకు, పందిళ్లపల్లి నుండి అనంతసాగర్ మీదుగా చింతకాని జడ్పీ రోడ్డు వరకు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జగన్నాథపురంలో ఖమ్మం–బోనకల్ ఆర్అండ్‌బీ రోడ్డు నుండి న్యూ మార్కెట్ మీదుగా మత్కేపల్లి– పందిళ్లపల్లి వరకు రూ. 4 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పంచాయతీరాజ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, చింతకాని పరిధిలోని నరసింహాపురం ఎస్సీ కాలనీలో రూ.18 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, నాగులవంచ గ్రామంలో నాగులవంచ నుండి రైల్వే కాలనీ ఆర్ అండ్ బీ రోడ్డు అండర్‌పాస్ వరకు రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మిగతా 2 లో...

# వచ్చే మార్చి కల్లా నిర్మాణాలు పూర్తి చేయాలి



- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- నిర్మాణంలో ఎక్కడ అలసత్వం ఉండకూడదు
- పనులను మరింత వేగవంతం చేయాలి
- విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం
- తెలంగాణ బిడ్డలు బాగా చదువుకొని ఎదగాలి
- అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజం నిర్మాణం
- బోనకల్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**బోనకల్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** వచ్చే మార్చి కల్లా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న మిగతా 2 లో...

# వంతెన పనులా.. ప్రజలకు శాపమా!

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మూగబోయిన రహదారి
- అధికారుల పర్యవేక్షణ ఏదీ? ప్రజల గగ్గోలు వినిపించదా?



**తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి:** వంతెన నిర్మాణం పేరుతో రహదారి మూసేశారు.. పనులు మాత్రం ముందుకు సాగడం లేదు! ఫలితంగా రెండు గ్రామాల మధ్య రాకపోకలు అస్తవ్యస్తమై ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. తిరుమలాయపాలెం–పోచారం ప్రధాన రహదారిపై వంతెన నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉండగా జాప్యం కొనసాగుతుండటంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంతెన పనుల కోసం ప్రధాన మార్గం మూసివేయడంతో సాధారణంగా కొద్దిదూరంలో చేరుకునే ప్రాంతాలకు ప్రజలు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థులు, రైతులు, కార్మికులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర వైద్యం మిగతా 2 లో...

# ప్రజలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆప్యాయ పలకరింపులు

- సామాన్యుడిలా బల్లపై కూర్చొని టీ తాగిన డిప్యూటీ సీఎం!
- ముదిగొండ టీ స్టాల్ వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముచ్చట్లు
- ముదిగొండలో50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్: 27** అధికార గర్వం లేనీ ఆత్మీయత, ప్రజా నాయకుడికి ఉండాల్సిన నిజమైన నిరాడంబరత ముదిగొండ మండల కేంద్రంలో శనివారం ఆవిష్కృతమైంది. మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన హోదాను పక్కనబెట్టి, అత్యంత సాధారణ మానవుడిలా ప్రజా సంక్షేమమే మిగతా 2 లో...

## పట్టణ ప్రజల అభివృద్దే ప్రధాన లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

సుమారు 3 కోట్ల రూపాయలు తో అభివృద్ధి పనులు ఆదివారం ఆమె ప్రారంభించారు. మున్సిపాలిటీలో 7 వ వార్డ్ లో రూ..50 లక్షలు రూపాయలు తో 9 వ వార్డ్ లో రూ.. 41 లక్షలు రూపాయలు తో 16 వ వార్డ్ లో రూ..40 లక్షలు రూపాయలు తో 19 వ వార్డ్ లో రూ..50 లక్షలు రూపాయలు తో,20 వ వార్డ్ లో రూ..50 లక్షలు రూపాయలు తో రూ.. 23 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో మొత్తం 6 వార్డ్ లు కలిపి సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్బంగా 3 కోట్లు రూపాయలు తో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఏ లోటు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించి రక్షణగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే నాని అన్నారు. ఏదైనా అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రతి నిరుపేద అభివృద్ధి చెందేది కాంగ్రెస్ పార్టీలోనే,సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ విధంగా సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి బట్టి , మంత్రి తుమ్మల పొంగులేటి గారికి ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేసినారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సీనియర్ నాయకులు బొంతు వేణు సుమలత,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ విరివాడ అపర్ణ భూషణం, షరీఫ్, కర్నాటి విజయ్ కుమారి, దేవ జ్యోతి,తోట సుజాల రాణి,దేవి స్వీట్స్ శ్రీను, జగన్నాధం శ్రీను, శరత్, మట్టా ప్రసాద్, హకీమ్, పర్స రాము , పట్టణ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు , సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్, ప్రజలు,లబ్ధిదారులు,మహిళలు పాల్గొన్నారు.

## వంతెన పనులా.. ప్రజలకు శాపమా!

(మొదటి పేజీ తరువాయి...)




కోసం వెళ్లేవారి పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. నిర్మాణ పనులు చేపట్టి చాలాకాలం గడుస్తున్నా పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రజల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాన్ని సక్రమంగా ఏర్పాటు చేయడంతో పాటు, నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల్సిన కాంట్రాక్టర్ పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పనుల్లో జాప్యం కొనసాగుతున్నా కాంట్రాక్టర్ ను బాధ్యుడిని చేసి పనులు వేగవంతం చేయించడంలో విభాగం విఫలమవుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు.

**ఆర్ అండ్ బీ అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**

నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన ఆర్ అండ్ బీ అధికారులు కాంట్రాక్టర్ పనితీరుపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. వర్షాలు తగ్గిన తర్వాత కూడా రాకపోకల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించి, కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.రహదారి మూసివేతతో ప్రజలు అదనపు దూరం ప్రయాణించాల్సి రావడంతో సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోలేకపోవడం, రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడటం, అత్యవసర సమయాల్లో వాహనాలు చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు.ఇకనైనా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై అధికారులు దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని, అప్పటివరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా సురక్షితమైన తాత్కాలిక రాకపోకల మార్గాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల సమస్యను ఇకనైనా అధికారులు పట్టించుకోకపోతే ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## ప్రజలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆప్యాయ పలకరింపులు





(మొదటి పేజీ తరువాయి...)

పరమావధిగా ప్రజల మధ్యన గడిపారు. ముదిగొండ సెంటర్‌లోని 'నీల్ కమల్ టీ స్టాల్' వద్ద కాన్వాయ్‌ను ఆపిన డిప్యూటీ సీఎం, అక్కడ ఉన్న బల్లపై కూర్చొని ప్రశాంతంగా టీ తాగారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వయంగా తమ ముందుకు వచ్చి సామాన్యుడిలా టీ తాగుతుండడం చూసి స్థానికులు, ప్రయాణికులు ఆశ్చర్యానందాలకు లోనయ్యారు. ఆయనను చూసేందుకు, మాట్లాడేందుకు జనం పోటీ పడగా, యువత ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ భట్టి విక్రమార్క అందరి మనస్సులను గెలుచుకున్నారు.

**ప్రజా సంక్షేమంపై ప్రత్యక్ష ఆరా**

టీ స్టాల్ పరిసరాల్లో ఉన్న మహిళలను ఆప్యాయంగా పలకరించిన డిప్యూటీ సీఎం, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారి బానోతు రాంజీ, కూరగాయల వ్యాపారి నరసమ్మలను పలకరించి, ముదిగొండలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై అభిప్రాయం అడిగారు. "సార్, మునుపటి కంటే ఇప్పుడు రోడ్డు వెడల్పు కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని నరసమ్మ సంతోషం వ్యక్తం చేశారు. కాగా, విస్తరణలో ఇండ్లు కోల్పోయామని కొందరు ఆయన దృష్టికి తేగా, "ఎవరూ ఆందోళన చెందవద్దు, ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున ఇండ్లు ఇస్తాం" అని భరోసా ఇచ్చారు. రోడ్డు పక్కన చెప్పులు కుట్టుకునే పల్లె నాగభూషణంను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పలకరించి కుల వృత్తి, కుటుంబ పోషణ గురించి అడిగారు. దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నానని, ఆర్థిక సహకారం అందిస్తే చిన్న డబ్బా ఏర్పాటు చేసుకుంటానని నాగభూషణం కోరగా... ఆయన కుమారుడు పల్లె సురేష్ పేరిట 'రాజీవ్ యువ వికాసం' కింద రూ. లక్ష వరకు రుణ సహాయం అందిస్తామని మాట ఇచ్చారు. వెంకటాపురం గ్రామానికి చెందిన ఎండ్రోటి యశోద అనే నిరుపేద మహిళ ఇద్దరు ఆడపిల్లలతో అద్దె ఇంట్లో పడుతున్న కష్టాలను వివరించగా, తక్షణమే స్పందించిన డిప్యూటీ సీఎం... రాబోయే 'ఇందిరమ్మ ఇండ్ల' జాబితాలో ఆమెకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయాలని అక్కడే ఉన్న సర్పంచ్‌ను ఆదేశించారు.

**అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ**

అనంతరం ముదిగొండలో రూపుదిద్దుకుంటున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (CHC) నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దానితో పాటు పట్టణంలో శరవేగంగా జరుగుతున్న రోడ్డు వెడల్పు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఒకే రోజు నియోజకవర్గ అభివృద్ధి పనులను సమీక్షిస్తూనే, మరోవైపు సామాన్య ప్రజల కష్టాలను ఆలకించి అక్కడికక్కడే పరిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీరుపై ముదిగొండ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ

(మొదటి పేజీ తరువాయి...)

విక్రమార్క మల్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గత 34 నెలలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామనితెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ.60 పైగా విలువైన సన్న బియ్యాన్ని రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు.మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడతలో మరో రెండున్నర లక్షల ఇండ్ల మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం మహిళలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి బస్సులు, సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే మార్చి కల్లా నిర్మాణాలు పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి పరిశీలించారు.నిర్మాణాల్లో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ స్ట్రక్చర్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఆకాడమిక్ 3, 4 బ్లాకుల ఫ్రంట్, బ్యాక్ వింగ్ లు పూర్తయినట్లు, 1, 2 బ్లాకుల్లో బ్యాక్ వింగ్ పూర్తి అవగా, ఫ్రంట్ వింగ్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. సీనియర్ హాస్టళ్లు 9 లో 3 హాస్టళ్లు పూర్తవగా, 2 హాస్టళ్ల నిర్మాణం పురోగతిలో ఉండగా, 4 హాస్టళ్ల నిర్మాణాలు బేస్ మెంట్ వరకు జరిగాయని అన్నారు. జూనియర్ 4 హాస్టళ్లకు సంబంధించి నిర్మాణాలు పూర్తయినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పేరెంట్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణం స్లాబ్ పూర్తయినట్లు,కిచెన్,డైనింగ్ హాల్ నిర్మాణాలు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేసి, మార్చి కల్లా పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న తరగతి గదులను, హాస్టల్ సముదాయాలను, సైన్స్, కంప్యూటర్స్ ఇతర ల్యాబ్ భవనాలను డిప్యూటీ సీఎం పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం దక్కుతుందని, ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజం నిర్మాణ అవుతుందన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుదైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య పథకం వెల్నెస్ సెంటర్ లో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఖమ్మంలోని ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్‌లో తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు
- సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు దరఖాస్తు ఫారంలు జారీ
- అక్టోబర్ 12 సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈ హెచ్ ఎస్ వెల్నెస్ సెంటర్,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ఖమ్మంలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ హెచ్‌ఎస్ వెల్నెస్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ – 01 OC-G, డెంటల్ డాక్టర్ – 02 OC-G, ఫిజియోథెరపిస్ట్, 02 OC-G, BC-A-G పోస్టులతో పాటు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు 01 SC-G-II, నర్సింగ్ ఆఫీసర్ -03 BC-A-G,OC-G, PwD-Visual, ఫార్మసిస్ట్ - 02 OC-G, BC-A-G పోస్టులను భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు ఫారంను సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 12 సాయంత్రం 4.00 గంటలలోపు సమర్పించాలని సూచించారు.నియామక ప్రక్రియ నిర్దేశిత నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్, ఇతర నియమ నిబంధనలకు లోబడి, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.నియామకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారములు, నిబంధనలు, షరతుల కోసం www.gghkhammam.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్యమే తుమ్మల ధ్యేయం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో ఆదివారం వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు 17,27,28,29,31, 33, 34,35,47,48, 46 డివిజన్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం మౌలిక వసతులతో పాటు ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే తుమ్మల ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా , ఖమ్మం కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఖమ్మం నియోజకవర్గం ఎ బ్లాక్ అధ్యక్షులు త్రీ టౌన్ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్,మాజీ మేయర్ పునుకొల్లు నీరజ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శంకర్ నాయక్, ఖమ్మం కార్పొరేషన్ అధికార ప్రతినిధి బూర్ల లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ సరస్వతి రవి నాయక్ , 17వ డివిజన్ ధనాల వెంకటరమణ sk .జాకీర్,మాదిపాల కోటేశ్వరరావు,27 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్డా నగేష్,నీలం కృష్ణ, పాలూరి తిరుపతిరావు, 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న, ఖమ్మం కార్పొరేషన్ కార్యదర్శి సముద్రాల శ్రీనివాసరావు, ఖమ్మం కార్పొరేషన్ కార్యదర్శి పత్తికొండ శ్రీనివాస్ 29వ డివిజన్ మాజి కార్పొరేటర్ కొప్పెర సరిత ఉపేందర్ , 31వ డివిజన్ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్,బెల్లం సుబ్బారావు, బొమ్మ నాగార్జున, 33 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు సాదె శంకర్, 34వ డివిజన్ నాయకులు నల్లపు శ్రీనివాస్, బొమ్మ గాని సైదులు,35వ డివిజన్ నాయకులు బొమ్మ శ్రీను, 47వ డివిజన్ నాయకులు నాళం సతీష్ డివిజన్ అధ్యక్షుడు ఎస్కే జానిమియా,ఖమ్మం కార్పొరేషన్ ఇసి మెంబర్ ఎస్కే జాకీర్ ,48వ డివిజన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య ,46వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న, నగర ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ బాణాల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు ఎస్.కె.రజ్జి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసి యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా
- ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగశీలి
- ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా పాల్గొని కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మాట్లాడుతూ ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని,సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని ఆశయాలను నెరవేర్చాలని అన్నారు.మాటలకు మాత్రమే పరిమితం కాకుండా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోష కరమని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని, చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు.అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాస బాబు, జల్ల లక్ష్మీనారాయణ, పెండెం జనార్ధన్, కమర్థపు గోపాలరావు, బండారు శ్రీను ,మల్కా సురేష్, పిల్లలమర్రి కొండలరావు,పులిపాటి సంపత్ కుమా ర్ ,చందా వీరభద్రం,పెందోట సోమేశ్వర చారి, జొల్ల వెంకటేశ్వర్లు, లింగన బోయిన పుల్లారావు, బాసటి హనుమంతరావు కూరపాటి సతీష్, మసనం సీతా రాములు,వల్లపు సోమరాజు,కోమటి లింగమూర్తి,వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ డైరెక్టర్ కలిసిన ఐఎన్‌టీయూసీ వైస్ కోటి




**సత్తుపల్లి సెప్టెంబర్27(ప్రజా జ్యోతి )** సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. జనక్ ప్రసాద్ సూచన మేరకు, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ ద్వారా కోటేశ్వరరావు సింగరేణి సంస్థ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లును కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సత్తుపల్లి ఏరియాకు సంబంధించిన పలు సమస్యలు, అభివృద్ధి అంశాలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 2026 ఫిబ్రవరి 1న ప్రత్యేక అనుమతితో ప్లేడే నిర్వహించిన 61 మంది ఈపీ ఆపరేటర్ల ప్లేడే మస్టర్‌ను వెంటనే నమోదు చేయాలని కోరారు.సత్తుపల్లి ఓసీ–3 బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి ఏరియా ఆవిర్భవించిన నేపథ్యంలో సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సౌకర్యార్థం గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్, పార్క్, ఓపెన్ జిమ్, ఏరియా హాస్పిటల్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో అన్ని విభాగాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, కార్మికులకు అవసరమైన పరిపాలనా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశాలపై డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకుని సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఇక్బాల్, కార్తీక్ పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదవాలి..... విజయం సాధించాలి డాక్టర్ మట్టా




**సత్తుపల్లి సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)**లక్ష్యంతో చదివితే విజయం సాధించవచ్చు అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జేవియర్ డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్,జెకెసి ఆధ్వర్యంలో నిర్వహించిన కానిస్టేబుల్..2026 మాక్ టెస్టు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,లక్ష్యంతో చదివితే విజయం సాధించవచ్చని, ఏదైనా కష్టపడితేనే ఫలితం వస్తుందని, గోల్ పెట్టుకుని చదవటం వలన విజయం మీదే అవుతుందని, దీని ద్వారా భవిష్యత్తు, సమాజానికి, తల్లిదండ్రులకు గొప్ప పేరు వస్తుందని విద్యార్థులకు హితబోధ చేశారు. మాక్ టెస్టు అక్టోబర్ 3 న శనివారం నిర్వహిస్తున్నారని, దీని ద్వారా పరిజ్ఞానం పెరుగుతుందని,ప్రతి ఒక్కరూ హాజరై లోటుపాటులను తెలుసుకొని, భవిష్యత్తుకు సరళమైన మార్గాన్ని ఎంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,కమల్ పాషా, మలిరెడ్డి మురళి రెడ్డి, కళాశాల సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాలి కుటుంబాన్ని పరామర్శించిన మట్టా



**సత్తుపల్లి సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన సాలి వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన దిశదినకర్మ ఆదివారం కావడంతో,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, ఖలీల్, సాలి వాసు దేవరావు, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## పీఆర్టీయూ మండల కార్యవర్గం ఏకగ్రీవం

- అధ్యక్షుడిగా వై. నాగేశ్వరరావు ఎన్నిక
- ప్రధాన కార్యదర్శిగా టి. నాగార్జునరావుకు బాధ్యతలు
- రెండేళ్ల పాటు కొనసాగనున్న నూతన కార్యవర్గం




**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో ఎర్రగడ్డ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న వై. నాగేశ్వరరావు అధ్యక్షుడిగా, కాకరవాయి ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన టి. నాగార్జునరావు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు పోటీ లేకపోవడంతో ఏకాభిప్రాయంతో నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి రెండేళ్ల పాటు పదవుల్లో కొనసాగనున్నారు.నూతన కార్యవర్గం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని పలువురు ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. పాఠశాలల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సంఘం తరఫున కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వై. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి టి. నాగార్జునరావు మాట్లాడుతూ తమపై విశ్వాసంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులందరినీ కలుపుకొని సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో చర్చిస్తామని పేర్కొన్నారు. పాఠశాల విద్యాభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు వై. నాగేశ్వరరావు, టి. నాగార్జునరావులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




## ప్రపంచ సంజా భాషా దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం ఖమ్మం నగరంలో, ఎన్ఎస్పీ క్యాంపులో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం,సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో ప్రపంచ సంజ్ఞా భాష దినోత్సవం సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు చెందిన బధిరులు అందరూ కలిసి సంజ్ఞా భాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైనా భాషకు తగిన విస్తృత ప్రచారం కల్పించవలసిందిగా కోరినారు.ఈ సందర్భంగా,బధిరిల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సంజ్ఞ భాషకు తగిన విస్త్రత ప్రచారం కల్పించవలసిందిగా కోరినారు.అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో సంజ్ఞ భాష పట్ల అవగాహన కల్పించవలసిందిగా మరియు టివి కార్యక్రమాలలో వార్తలలో సంజ్ఞ భాష వాడవలసిందిగా వారు కోరినారు. తెలంగాణ ప్రభుత్వం సంజ్ఞ భాష పట్ల ఎక్కడ లేని వివక్షత ప్రదర్శిస్తూ చాలా నిర్లక్ష్యం గా వ్యవహ రిస్తున్నదని, బధిరులాందరు తీవ్ర ఆవేదన చెందినారు.ప్రభుత్వం స్పందించి సంజ్ఞ భాషకి తగిన గుర్తింపు గౌరవం కల్పించి అన్ని ప్రదేశాలలో విరివిగా వాడే విధంగా చర్యలు తీసుకోవాలని బధిరులందరు ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమమునకుఖమ్మం జిల్లా బధిర సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, రామకృష్ణ,ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్ష కార్యదర్శులు వీరాస్వామి, మహేష్, ఖమ్మం జిల్లా మహిళా విభాగం ఎగజీ క్యూటివలు సరిత,సాయికుమారి పాల్గొన్నారు.జయరాం, ప్రభాకర్ లు ప్రసంగించారు.

## సమగ్ర శిక్ష సిఆర్పిలకు ట్రావెలింగ్ అలవెన్స్ ఛార్జీలు చెల్లించాలి

- ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మెంబర్ దేవరకొండ సైదులు
- డిప్యూటీ సీఎం భట్టికి సీఆర్పీలు వినతి పత్రం
- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**బోనకల్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం బోనకల్ మండలంలోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను పరిశీలించారు. పరిశీలన సందర్భంగా, ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు సమక్షంలో సమగ్ర శిక్షా సీఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా వినతిపత్రం అందజేశారు. ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు స్వయంగా సి ఆర్ పి ల సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి, ప్రిన్సిపల్ సెక్రటరీ వద్ద పరిశీలనలో ఉన్న ట్రావెలింగ్ అలవెన్స్, మొబైల్ బిల్ ఫైల్ ను ఆమోదం తెలిపి దసరా కానుకగా వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెంటనే విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కి లెటర్ ను ఎండార్స్ చేయాలని ఆదేశించారు. అనంతరం సి ఆర్ పి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా తమ సమస్యలపై చొరవ తీసుకుని డిప్యూటీ సీఎం కి వివరించారు. ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు కి సానుకూలంగా స్పం దించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి రాష్ట్ర సిఆర్పి సంఘం పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వర్గ రహిత సమాజం నిర్మించడమే కమ్యూనిస్టు కర్తవ్యం

- అసమానతలు లేకుండా అందరికీ విశ్రాంతి సాధ్యమే
- ప్రజల్లో మార్పు కోసం నిరంతరం కృషి చేయాలి
- శాస్త్రీయ సిద్ధాంతాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలి
- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

**బోనకల్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి ):** దోపిడీ, అణచివేత, పీడన, ప్రకృతి విధ్వంసం లేని వర్గరహిత సమాజం నిర్మించడమే కమ్యూనిస్ట్ కర్తవ్యమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన మంచి కమ్యూనిస్ట్ ఎలా ఉండాలి? అనే అంశంపై పల్లా కొండలరావు ఉపన్యసించారు. సమాజంలో మార్పు అనివార్యంగా ఉంటుందని తెలిపారు. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిపై పోరాటం చేస్తాడన్నారు. ఈ సందర్భంగా చారిత్రక పరిణామ క్రమంలో నిర్దిష్ట దశలో మానవ సంబంధాల్లో వర్గాలు ఏర్పడి వర్గపోరాటాలు జరుగుతున్నాయన్నారు. ఉత్పత్తి క్రమంలో దోపిడీ జరగడానికి ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం ఎవరిది అనేది కీలకమైన అంశం అన్నారు. ఉత్పత్తి సాధనాలపై సమిష్టి హక్కు ఉంటే ప్రణాళికా బద్ధమైన సంపద సృష్టి, పంపిణీలో అసమానతలు లేకుండా పని అందరికీ విశ్రాంతి సాధ్యమేనన్నారు. ఇది సాధ్యం చేయాలంటే సుదీర్ఘ వర్గపోరాటానికి నాయకత్వం వహించే కమ్యూనిస్ట్ లు స్వయం సాధనతో మేధో శ్రమతో కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని ఆకళింపు చేసుకుని దానిని మెళుకువగా కార్యాచరణలో అన్వేషించాలని తెలిపారు. అన్యవర్గ ధోరణులు వదిలించుకోవడానికి కమ్యూనిస్ట్ సిగ్గు పడాల్సిన పని లేదని అది నిత్య కర్తవ్యంగా పెట్టుకుని తాను మారుతూ ప్రజల్లో మార్పు కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. మనం మారగలం మనమే మార్చగలం అన్నది నమ్మకం కలగాలంటే మార్క్సిస్టు శాస్త్రీయ సిద్ధాంతాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. బూర్జువా విప్లవంలో విజయోన్మాదం తలకెక్కడం దోపిడీ కొత్త రూపంలో కొనసాగడం చూస్తుంటామని ఆ ధోరణులు చొరబడకుండా కమ్యూనిస్ట్ విప్లవం జయప్రదం అయిన తర్వాత కూడా సమిష్టి కృషి జరగాలన్నారు. వర్గపోరాటం, కమ్యూనిస్ట్ ప్రణాళిక, నిర్మాణంలపై సైద్ధాంతిక అవగాహన పెంచుకుని స్వయం సాధనతో రాటుదేలడమే మంచి కమ్యూనిస్ట్ లక్షణం అన్నారు. నిరంతర పోరాటంలో వ్యక్తిగత జీవితంలో, విప్లవోద్యమ భాగ స్వామ్యంలో ఆచరణ ఆధారంగా తనను తాను మెరుగు పరచుకోవాలన్నారు. ఈ స్టడీ సర్కిల్ లో దొండపాటి నాగేశ్వరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళి, దొండపాటి సత్యనారాయణ, కంసాని సూర్యప్రకాష్ రావు, గద్దె రామారావు, కొమ్మినేని సీతారాములు, రచ్చ శివ, చామర్తి వెంకటేశ్వర్లు, పొన్నం రామకృష్ణ, పొన్నం ఉపేందర్, కొండేటి అప్పారావు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.



## అక్షరాస్యత వైపు మహిళల అడుగులు

- ఉల్లాస్ పరీక్షకు 1,367 మంది మహిళల హాజరు
- 1,431 మందికి పరీక్ష.. 40 గ్రామ పంచాయతీల్లో నిర్వహణ
- విద్యతో ఆత్మవిశ్వాసం.. చైతన్యంతో అభివృద్ధి : బీఎన్ఎన్ లక్ష్మీజీ రావు





**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి:** మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతూ వారిలో ఆత్మవిశ్వాసం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమానికి మండలంలో విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో మహిళా సంఘాల సభ్యులకు రాత పరీక్ష నిర్వహించారు.మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో మహిళా సంఘాలకు చెందిన 1,431 మంది సభ్యులను పరీక్షకు ఎంపిక చేయగా, 1,367 మంది హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో మహిళలు పరీక్షకు హాజరై తమకు అందిన విద్యను పరీక్ష ద్వారా ప్రదర్శించారు.పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు రాష్ట్ర ఉల్లాస్ సంచాలకులు బీఎన్ఎన్ లక్ష్మీజీ రావు, జిల్లా వయోజన విద్య ఉపసంచాలకులు సీహెచ్ రాజేంద్రప్రసాద్, ఉల్లాస్ సహాయ సంచాలకులు ఏ. శ్రీనివాస్ వివిధ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్ష రాస్తున్న మహిళలతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. పరీక్షల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బీఎన్ఎన్ లక్ష్మీజీ రావు మాట్లాడుతూ మహిళలు అక్షరాస్యత సాధించడంతో పాటు విద్య ద్వారా సామాజికంగా చైతన్యవంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో వారు మరింత కీలక పాత్ర పోషించే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యుల్లో విద్యపై ఆసక్తిని పెంచి ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం ఐ. సత్యనారాయణరాజు, సీసీ ప్రభాకర్, వీవోఏలు మేకల కృష్ణవేణి, పరికపల్లి స్రవంతి, గోపోజు ఉపేంద్ర, కరుణ, కళ్యాణి, ధనలక్ష్మి , కుసుమ, వేల్పుల సుశీల, నాగమణితో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కోతుల బెడదతో గ్రామాల ప్రజలకు కష్టాలు!

- ఇళ్లలోకి చొరబడి హల్‌చల్..
- చిన్నారులు, వృద్ధుల్లో భయాందోళన
- పంటలకు నష్టం..
- రహదారులపై వాహన దారులకు ఇబ్బందులు



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి**

తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంపులుగా సంచరిస్తున్న కోతులు ఇళ్లలోకి చొరబడటంతో పాటు వీధులు, పాఠశాలల పరిసరాలు, వ్యవసాయ పొలాల్లో సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. కోతులు అకస్మాత్తుగా దాడికి దిగే ప్రమాదం ఉండటంతో తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా బయటకు పంపేందుకు జంకుతున్నారు. వృద్ధులు సైతం కోతుల గుంపుల కారణంగా ఇళ్ల నుంచి బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.

### ›› రైతులకు పంట నష్టం.. వాహనదారులకు ప్రమాద భయం

వ్యవసాయ పొలాల్లోకి ప్రవేశిస్తున్న కోతులు పంటలను నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగిన పరిస్థితుల్లో కోతుల కారణంగా పంటలకు నష్టం వాటిల్లితే తమపై మరింత ఆర్థిక భారం పడుతుందని వారు అంటున్నారు.మరోవైపు గ్రామీణ రహదారులపై కోతుల గుంపులు సంచరిస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతులు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ›› ఇకనైనా అధికారులు స్పందించాలి

కోతుల బెడదపై సంబంధిత అధికారులు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కోతుల సంచారం ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి ప్రత్యేక బృందాలతో పరిశీలన చేయాలని, వాటిని నియంత్రించేందుకు అటవీ శాఖ, పంచాయతీ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.అలాగే పాఠశాలలు, జనావాసాలు, ప్రధాన రహదారుల వద్ద కోతుల సంచారాన్ని నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పంటలు దెబ్బతింటున్న రైతులకు రక్షణ చర్యలపై అధికారులు అవగాహన కల్పించాలని, కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి కాకుండా, ముందుగానే అధికారులు మేల్కొని కోతుల బెడదను నియంత్రించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సార్! మా చెరువును సాగర్ నీటితో నింపండి!

- డిప్యూటీ సీఎం భట్టికి విన్నవించిన తుళ్ళూరు దంపతులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఒకప్పుడు నీటితో కళకళలాడిన జమలాపురం పెద్దచెరువు ఇప్పుడు నీరులేక విలవిల లాడుతుంది.. చెరువు ఎండిపోతే ఆ ప్రభావం బోర్లపైనా పడుతుందని, జమలాపురం గ్రామ ప్రజల నీటి అవసరాలకు చెరువును సాగర్ నీటితో నింపాలని ఆదివారం నాగులవంచలో పర్యటిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రత్యేకంగా కలిసి జమలాపురం సర్పంచ్ తుళ్ళూరు కోటేశ్వరరావు, నిర్మల కుమారి దంపతులు ఆయనకు విన్నవించారు.జమలాపురం గ్రామంతో పాటు,రేమిడిచర్ల,కండ్రిక,తెల్లపాలెం,ఎర్రుపాలెం రైతులకు పొలాల్లో బోర్లు పునరుద్ధరణ జరిగి వ్యవసాయానికి సాగునీటికి ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపారు. ఆ గ్రామాల్లో పాడి పశువులకు,గొర్రెలు,మేకలు వంటి జీవాలకు కూడా త్రాగునీరు సమస్యలు తొలుగుతాయన్నారు. ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు చెరువులో కుంటలు నిండాయని కానీ చెరువును సాగర్ జలాలతో పూర్తిగా నింపితే, గ్రామంలో సహజ నీటి వనరు పుష్కలంగా ఉంటుందని, ప్రజలకు నీటి అవసరాలు తీరుతాయన్నారు. సమస్యను విన్న డిప్యూటీ సీఎం ఇరిగేషన్ ఉన్నతాధికారులతో మాట్లాడారు.. వీలైనంత తొందరగా చెరువును నింపుతామని జమలాపురం గ్రామ సర్పంచ్ కు..భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడుదాం

- కొనిజర్ల మండలంలో భగత్ సింగ్ 119వ జయంతి సభ
- పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పారపు.లక్ష్మణ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండల కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో భారత జాతీయోద్యమ వీరుడు షాహిద్ భగత్ సింగ్ 119వ జయంతి వారోత్సవాలు (సెప్టెంబర్ 22 నుండి 28 వరకు) పురస్కరించుకొని కొనిజర్ల మండలం కేంద్రంలో షెడ్యూల్ బాలికల వసతి గృహంలో పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా నాయకులు స్టాలిన్ అధ్యక్షతన విద్యార్థులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పారపు. లక్ష్మణ్ మాట్లాడుతూ భారత జాతీయోద్యమ వీరుడు షాహిద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థి, యువతపుణికి పుచ్చుకోవాలని, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిజానికి, ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కొనసాగిస్తున్న యుద్ధోన్మాద చర్యల కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 80 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం, అందించటంలో, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాటంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఉన్నత చదువులు అర్ధాంతరంగా మధ్యలోనే వదిలేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ బకాయిలు అడిగిన ప్రైవేట్ విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులు, విజిలెన్స్ అధికారులచే దాడులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుల, మతోన్మాద చర్యలతో దేశ లౌకిక వ్యవస్థ, ప్రజల ఐక్యత ప్రమాదంలో పడిందన్నారు.పాలస్తీనా,క్యూబా ప్రజల న్యాయమైన పోరాటాలకు దేశ ప్రజలంతా సంఘీభావంగా నిలబడాలని, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధోన్మాద చర్యలను నిరసించాలని, దేశంలో సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల ఆర్థిక దోపిడీకి వత్తాసు పలుకుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా షాహిద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా నాయకులు కార్తీక్ రెడ్డి, వెంకటేష్, మనోజ్ పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు

- బార్ కౌన్సిల్ సభ్యుడు మందడపు శ్రీనివాసరావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన ఎర్రుపాలెం మం డలం జమలాపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ స్టేట్ బార్ కౌ న్సిల్ సభ్యుడు మందడపు శ్రీనివాసరావు ఆదివారం దర్శించుకున్నారు. తన కుమార్తె దివ్యతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు స్వామివారి విశిష్టతను వివరించి ఆశీర్వచనాలు అందించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగించిందని మందడపు శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో లాయర్ చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ చదవటం.. రాయటం నేర్చుకోవాలి





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి:** ప్రతీ ఒక్కరూ చదవటం, రాయటం నేర్చుకోవాలని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు సూచించారు. ఉల్లాస్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా అభ్యాసకులకు వివిధ అంశాల పై ఆదివారం పరీక్షను నిర్వహించారు. అభ్యాసకుల ప్రగతి ని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...అక్షరాస్యతతోనే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిరక్షరాస్యులను చేర్పించి నూరు శాతం అక్షరాస్యతను సాధించే లక్ష్యంతో అందరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. ప్రభుత్వం ఆశయం ను నేరవేర్చేందుకు ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికస్వాలంభన సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య .". అధ్యక్షురాలు కొరివి రమాదేవి. తీగ కోటమ్మ, గ్రామ పెద్దలు ఇరగదిండ్ల నాగరాజు, బోయిన నరసింహారావు, బోయిన రేణుకరావు తదితరులు పాల్గొన్నారు

# అత్యంత వైభవంగా వినాయకుని శోభాయాత్ర

- ఆకర్షణీయంగా నిలిచిన మహిళా డాన్సులు
- సందడిగా మారిన ప్రధాన వీధులు
- సమీప గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు
- భక్తిశ్రద్ధలతో తిలకించిన గ్రామస్తులు



**బోనకల్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని గిరిజన కాలనీలో బాల గణేష్ ఉత్సవ కమిటీ, శివపుత్ర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని శోభాయాత్ర శనివారం రాత్రి అత్యంత వైభవం గా కొనసాగింది. మహిళల కోలాటాలు, బాలికల నృత్యాలు, సాంప్రదాయ కళారూపాలు , డప్పు వాయిద్యాలతో ప్రధాన వీధులు సందడిగా మారాయి. భక్తులు గణపతి పప్పా మోరియా నినాదాలతో ముందుకు సాగారు. శోభయాత్రలో మహిళల డ్యాన్సులు ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. ఈ వేడుకలు తిలకించడానికి సమీప గ్రామాల నుంచి ప్రజలు అధికంగా తరలివచ్చారు. వినాయకునికి మంచిగా పూలతో ఆకర్షణీయంగా అలంకరించారు. గ్రామ పెద్దలు వినాయకునికి మొక్కుతూ కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఈ శోభయాత్రను అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించారు. కార్యక్రమంలో తండా పెద్దలు బానోత్ శ్రీను, బానోత్ కొండ, శ్రీ బాల గణేష్, శివపుత్ర గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు గుగులోతు శ్రీను అరుణ, గుగులోతు రమేష్ అనిత, జరపల శివకృష్ణ లావణ్య, భూక్యా నరేష్ ప్రణీత, భూక్యా రమేష్, ధరావత్ బాల కృష్ణ జైలు, బాదావత్ రమేష్ జ్యోతి, నునావత్ గోపి, నునావత్ బాలాజీ, భూక్య వంశీ రోజా, శర్మ రమాదేవి, భూక్య జాను శశికళ, జరపాల భాస్కర్ సైదమ్మ, బానోత్ సైదా, బోడ శ్రీనివాసరావు (యోగి), బోడ గోపి, భూక్య బాలాజీ , భూక్యా వెంకటేశ్వర్లు, గిరిజన యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరుకు కోర్టు ఏర్పాటు చేయాలి

- మట్టా దయానంద్ కు న్యాయవాదులు, నాయకుల వినతి



**కల్లూరు, సెప్టెంబర్ 27 : ప్రజా జ్యోతి** రాష్ట్రంలో నూతన కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వం జీవో విడుదల చేసిన నేపథ్యంలో కల్లూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్నప్పటికీ కొత్త కోర్టుల జాబితాలో కల్లూరుకు స్థానం కల్పించక పోవడంపై స్థానికులు, న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కల్లూరులో కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ కు న్యాయవాది పెద్ద బోయిన రామ నరసింహారావు, టీడీపీ నాయకులు జాస్తి శ్రీనివాసరావు, వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు అప్పిరెడ్డి తదితరులు వినతిపత్రం అందజేశారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పడిన నేపథ్యంలో ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కావాలంటే ఇక్కడే కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ విడుదల చేసిన జీవోలో కల్లూరు చోటు కల్పించిన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టాలని మట్టా దయానంద్ ను కోరారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను తొలిగించాల్సిందే

- నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ను విజయవంతం చేయండి.
- వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు.



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రధాన ఎన్నికల సంఘం కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలిగించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేక్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...ఏకపక్షంగా వ్యవహరిస్తున్న సీఈసీ కి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. ఎన్నికల కమీషన్ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉండగా....ప్రస్తుత కమీషనర్ తీరు అలదుకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఆయనను వెంటనే తొలిగించటం అవసరమని అన్నారు. ఎన్నికల వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని"ఆయన కోరారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుంచి ఆందోళన లు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన ను పదవి నుంచి తొలిగించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు. ఈ ధర్నాకు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక లకారం ట్యాంక్ బండ్ ప్రాంగణంలో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా,అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన యువ స్కూల్, యువ కాలేజ్ పోటీల్లో గెలుపొందిన పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా అటవీ అధికారి బహుమతుల ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ, జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు అయినా వెలుగుమట్ల అర్బన్ పార్క్, పులిగుండాల ఎకో టూరిజం, లకారం ట్యాంక్ బండ్, ఖమ్మం ఖిల్లా, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, వైరా, పాలేరు లాంటి రిజర్వాయర్లు పర్యాటకులకు ఆహ్లాదం ఇచ్చే విధంగా ఉన్నాయని తెలిపారు.వేడుకల్లో కళాకారులు,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



వేడుకల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే సంగీత విభావరి, న్యూ విజన్ హైస్కూల్ విద్యార్థిని భాగ్య సాన్వి బృందంచే శాస్త్రీయ స్వాగత నృత్యం, జాతీయ నృత్యకారిణి లక్షణ్యచే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, టీజీఎస్ డబ్ల్యూడీసీ చెందిన శ్రీకళ అండ్ టీమ్ 10 మందిచే జానపద మేళవింపు టీజీడబ్ల్యూఆర్ఎస్ కుసుమంచికి చెందిన చిన్మయి బృందంచే సెమీ క్లాసికల్ డ్యాన్స్, దుర్గచే శాస్త్రీయ నృత్యం ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా తిలకించారు.ఈ వేడుకల్లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ మున్నూరు కాపు నగర కమిటీకి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత

- మున్నూరు కాపు సంక్షేమ అభివృద్దే ప్రధాన లక్ష్యం ముఖ్య నేతల సమావేశంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా మున్నూరు కాపు జేఏసీ సమావేశం శ్రీ హర్ష హోటల్ గాంధీచౌక్ నందు సుమారుగా 200 మంది ముఖ్య నేతలతో జరిగినది . ఈ కార్యక్రమంలో ఇటీవల నియమించబడిన జేఏసీ మున్నూరు కాపు నగర కమిటీని జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ చేతుల మీదుగా సత్కరించి , నియామక పత్రాలను అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బచ్చుమధు , జేఏసీ కన్వీనర్ మడూరి సైదారావు , ఖమ్మంజిల్లా జేఏసీ అధ్యక్షులు యర్రా అప్పారావు , ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజా , జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మాటేటి రవి , నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ , కార్యదర్శి బండి నవీన్ , నగర యువజన విభాగం అధ్యక్షులు గోలెపు గణేష్, కార్యదర్శి వేల్పుల రామకృష్ణ తదితర మున్నూరు కాపు నాయకులు ,కుల బాంధవులు పాల్గొన్నారు .జిల్లాల మున్నూరు కాపు కుటుంబాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన కుల సంఘ నాయకులను గుర్తు చేసుకున్నారు . ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు .

## బాపూజీ ఆశయ సాధనాల కోసం ఉద్యమించాలి.

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి:** తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనాల కోసం ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ పార్టీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను . నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని దారపోసిన మహనీయుడు అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం పాటు పడ్డ మహోన్నత వ్యక్తి అన్నారు. బహుజనుల బతుకుల కోసం నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. చేనేత రంగానికి, వెనకబడిన వర్గాల వారికి ' ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లెబోయిన గోవిందరావు. బాజా రామకృష్ణ. పురాణం దివాకర్, పిట్టల సూరిబాబు. సూరేపల్లి జ్ఞానరత్నం. అనుసూయ. రాయల మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

